**ఆధ్యాత్మికతతోనే ఆత్మీయత సాధ్యమని మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు .**

**బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయ విజయవాడ శాఖ సామాజిక** పరివర్తనలో మీడియా పాత్ర అంశం పై నిర్వహించిన ఒక రోజు సదస్సును గౌ||డా||రఘునాథ రెడ్డిఆంధ్రప్రదేశ్ IT శాఖామాత్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జన్మలలోకి మానవ జన్మ ఉత్తమమైనదని అన్నారు. ఆధునిక నవ సమాజంలో అరాచకం అవినీతి అక్రమాలు పెరిగి పోవడం పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో నైతిక విలువల పెంపుకు బ్రహ్మకుమారీలు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.సమాజంలో ప్రేమ, ఆప్యాయతలు కరువవడం పై అసంతృప్తిని వ్యక్తం చేసారు.అన్ని అస్త్ర శస్త్రాలకన్నా మీడియా శక్తివంతమైనదని పేర్కొన్నారు.సమాజంలో నైతిక విలువల పెంపుకై ప్రత్యేక పాఠ్యాంశంగాచేర్చవలసిన అవసరాన్ని నిక్కి చెప్పారు.ప్రపంచాన్ని దయతో ప్రేమతో జయించాలన్న మదర్ థేరిస్సా ఆలోచనను గుర్తు చేసారు.సత్యం, న్యాయం,ధర్మయుక్తంగా మీడియా వ్యవహరించాలని సూచించారు.సామాజిక నైతిక విలువలను పెంచగలిగే శక్తి బ్రహ్మకుమారీల వద్ద మాత్రమే ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. రాజయోగిని బ్రహ్మ కుమారి శాంత విజయవాడ శాఖ నిర్వాహకురాలు సభాధ్యక్షత వహించారు

సదస్సులో ప్రధాన ప్రసంగం చేసిన బ్రహ్మకుమార్ సుశాంత్ భాయ్ మాట్లాడుతూ ప్రపంచ ప్రజలు ప్రతి అంశాన్ని మీడియా ఏమి చెబుతుందా అని ఆసక్తిగా గమనిస్తున్నారని అన్నారు.మీడియా మధ్య సమన్వయం కొరవడిందని యాంత్రిక జీవితం సాగించడం పై సుశాంత్ ఆందోళన వ్యక్తం చేసారు.ఆధ్యాత్మికతతోనే అంతర్గత విలువలు పెంపొందుతాయని అన్నారు.వ్యక్తి మార్పు సామాజిక మార్పు ఆధ్యాత్మికతతోనే సాధ్యమని అన్నారు.సింపుల్ గా ఉంటూనే హై లెవల్ థింకింగ్ అలవరుచుకోగలరని సుశాంత్ వివరించారు.

అనంతరం మౌంట్ అబూ కు చెందిన మీడియా సమన్వయకర్త శాంతను మౌంట్ అబులో నిర్వహిసున్న పలు కార్యక్రమాలు గురించి సభికులకు వివరించారు.మీడియాలో సంస్కరలను అమలు చేసినప్పుడే మీడియా ప్రజలకు మరింత చేరువవుతుందని ఆకాశవాణి విజయవాడ శాఖ కార్యనిర్వాహకులు మల్లేశ్వర్ రావు అభిప్రాయపడ్డారు . ఈ

కార్యక్రమంలో ప్రముఖ నటుడు కర్నాట లక్ష్మినారాయణ ,ప్రముఖ పాత్రికేయులు రాఘువాచార్యులు, బ్రహ్మకుమారీ సరళ, బ్రహ్మకుమారి భారతి, బ్రహ్మ కుమారి జయ, బ్రహ్మకుమారి రాధ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మకుమారీలు అతిధులను ఘనంగా సత్కరించారు.బ్రహ్మకుమారి పద్మజ సదస్సును నిర్వహించారు